**మెదక్, ఏప్రిల్ 10 :**
భూసార పరీక్షలు రైతులకు రక్షగా నిలుస్తాయని భావిస్తారు. ముందస్తుగా భూసార పరీక్షలతో భూమిలో ఎలాంటి పంటలకు అనువైనదో తెలిపోతుంది. దానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకుంటే చీడపీడల నుంచి రక్షణ ఉండడమే కాకుండా దిగుబడి కూడా ఆశాజనకంగా వస్తుంది. భూసార పరీక్షల వల్ల పంట నేలలకు మేలు కూడా కలుగుతుంది. భూసార పరీక్షలు మొక్కుబడిగానే సాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈసారి వ్యవసాయశాఖ భూసార సంరక్షణ, భూసార పరీక్షల ఆవశ్యకతపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించి వారిలో చైతన్యం తెచ్చే దిశగా కార్యాచరణ రూపకల్పన చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి సంవత్సరం ఖరీఫ్‌లో 2.48 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వరి, పత్తి సాగు వైపు రైతులు మొగ్గు చూపుతారు. యాసంగిలో 1.89 లక్షల్లో సాగు చేసిన ప్రధాన పంటగా వరి మాత్రమే సాగు చేసి మిగతా పంటలు కొద్ది ఎకరాల్లోనే వేసుకుంటారు.




శనివారం 11-4-2026 పేజీలు : 6






# పనిచేయకుండానే 7,00,000 పంచాయతీ డబ్బులు విత్డ్రా

-మునిదేవుని పల్లి పంచాయతీలో గ్రామంలో సంఘటన

-సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి ముందస్తుగా డ్రా

-అవినీతి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు




State Bank of India
Bank Branch :SBI Togurepalle
Bank Account No. : *******3807
IFSC Code of branch : SBIN0015399
Balance ₹ 11,23,422

| Date | Description | - Dr/+ Cr | Balance |
|---|---|---|---|
| 31/Mar/2026 | JCB work maintenance[XVFC/ 2025-26/P/11] | - 25,000 | 3,14,653 |
| 31/Mar/2026 | Advance Payment for Repair and Maintenance of pirla Bavi [XVFC/ | - 1,00,000 | 3,39,653 |
| 31/Mar/2026 | Advance Payment for Repair and Maintenance of pirla Bavi [XVFC/ | - 3,00,000 | 4,39,653 |
| 31/Mar/2026 | Advance Payment for Repair and Maintenance of pirla Bavi [XVFC/ | - 3,00,000 | 7,39,653 |
| 26/Mar/2026 | Maintenance of JCB Works payment[XVFC/ 2025-26/P/7] | - 76,250 | 10,39,653 |
| 26/Mar/2026 | Maintenance of Street lights Mb 222#47AM#47 PR#472025 page no | - 53,402 | 11,15,903 |
| 26/Mar/2026 | RWS Work Mb No 220#4 7AM#47PR#472025 page no 3[XVFC/ | - 1,02,060 | 11,69,305 |
| 26/Mar/2026 | UnTied Grant Adjusted by PFMS[XVFC/2025-26/ R/21] | + 51,080 | 12,71,365 |
| 26/Mar/2026 | UnTied Grant Adjusted by PFMS[XVFC/2025-26/ | + 1,72,760 | 12,20,285 |

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామంలో పీర్ల బాయి రిపేర్ పనులు చేస్తామని పేర్కొంటూ రూ. 7,00,000/- నిధులను సర్పంచ్...

మిగతా 6లో...



# గొంతెమ్మ కోరికలు కావు.. మాది ఆత్మగౌరవ పోరాటం

-కడుపుకాలి టెంట్ కింద కూర్చున్నాం

-విధి నిర్వహణలో మా సోదరులు ప్రాణాలు కోల్పోతున్నరు

-గత ప్రభుత్వం 2017లో బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ తో సంస్థలో విలీనం చేసింది

-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

-టర్మినేట్ ఆర్డర్లు ఇస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

-ఆర్టిజన్ల ఆరు డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుంది

-జోగిపేట దర్నా శిబిరంలో ఉమ్మడి మెదక్ జిల్లా జెఏసి

నాయకులు బి. ఎన్ స్వామి, రవికుమార్ గౌడ్

3 లో..

# ప్రగతి పథంలో 'వార్డు' బాట

### - ముగిసిన రెండో విడత శిక్షణా తరగతులు

**నర్సాపూర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**
గ్రామాల్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నా, ప్రగతి పరుగులు తీయాలన్నా వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీఓ మహమ్మద్ మోఅజ్జమ్ హుస్సేన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా కొనసాగిన వార్డు సభ్యుల రెండో విడత శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. 12 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ ముగింపు సభలో ఆయన దిశానిర్దేశం చేశారు. **అధికారం కాదు.. అది బాధ్యత:**"వార్డు సభ్యులకు పదవి అంటే అధికారం కాదనీ, అది ప్రజలు అప్పగించిన బాధ్యతని ఎంపీడీవో స్పష్టం చేశారు. చట్టంపై అవగాహన ఉంటేనే వార్డుల్లో మార్పు తీసుకురావడం సాధ్యమవుతుందన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, నిధుల వినియోగంపై ప్రతి సభ్యుడు పూర్తి పట్టు సాధించాలని సూచించారు. ప్రజల ఆశలు, గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యాలయం సూపరిండెంట్ రామ్ మనోహర్, ఏపీఓ అంజిరెడ్డితో పాటు టిఓటిలు లక్ష్మణ్, శంకర్, ప్రభాకర్ పర్యవేక్షణలో ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరం వార్డు



సభ్యుల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. సమస్యల పరిష్కారం, పాలనా మెలకువలపై సభ్యులు అవగాహన పొందారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతినిధులకు ఎంపీడీఓ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్ బిడ్డల ఆత్మగౌరవ పోరాటాన్ని అణిచివేయడం ప్రభుత్వ నిర్బంధమే

### వడ్డేపల్లి శివకుమార్ ముదిరాజ్ రేగోడు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు

**ప్రజా జ్యోతి రేగోడ్ (ఏప్రిల్ 10):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ–డీ (దీజ–ఙ) నుండి బీసీ–ఏ (దీజ–ూ)లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీనివెంటనే అమలు చేసే విధంగా, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క ముదిరాజ్ కులస్తులకు మత్స పారిశ్రామిక సంఘంలో ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాన్ని కల్పించాలని ఈరోజు గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, కార్యకర్తలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రేగోడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి శివకుమార్ అన్నారు.హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. మాట తప్పిన కాంగ్రెస్:ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజుల వర్గీకరణ మార్పుపై ఇచ్చిన హామీ కేవలం ఓట్ల కోసమేనా? రెండు ఏళ్లు దాటినా ఈ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ముదిరాజ్ సమాజాన్ని వంచించడమే. అణచివేత ధోరణి: తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న వారిని అర్ధరాత్రి నుంచి ఇళ్లల్లోనే గృహనిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రభుత్వ పిరికిపంద చర్య. రాజకీయ, ఆర్థిక వివక్ష: తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను రాజకీయంగా, ఆర్థికంగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. విద్య, ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం వల్ల మా బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోంది. ప్రభుత్వానికి హెచ్చరిక: లాఠీలతోనూ, అరెస్టులతోనూ ఉద్యమాలను ఆపలేరు. ముదిరాజుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వమూ మనుగడ




సాగించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి వెంటనే వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలి. **డిమాండ్లు:** 1 బీసీ–డీ నుండి బీసీ–ఏ కి మార్చే ప్రక్రియపై ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రకటన చేయాలి. 2. ముదిరాజులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటా కల్పించాలి.ముదిరాజుల ఆత్మగౌరవం కోసం, మా హక్కుల సాధన కోసం ఈ పోరాటం ఆగదు. ప్రభుత్వం దిగివచ్చే వరకు మా ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రవీందర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ బాదనపల్లి నరసింహులు ముదిరాజ్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షులు పుట్టి దుర్గయ్య ముదిరాజ్, సంఘం మండల నాయకులు బోయినీ దత్తు, కర్ణకోటి మహేష్ ,రేగోడు గ్రామ అధ్యక్షుడు గొండ్ల బసవేశ్వర ముదిరాజ్, భిక్కనూరు నవీన్ ముదిరాజ్, బోయిని సతీష్ ముదిరాజ్ దోసపల్లి అరవింద్ గోండ్ల రమేష్ ముదిరాజ్

# ముదిరాజ్ సంఘం నాయకులు ముందస్తు అరెస్టు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
పెద్ద శంకరంపేట్ మండలం నుండి గాంధీభవన్ ముట్టడికి తరలి వెళ్తున్న మండల ముదిరాజ్ సంఘం నాయకులను శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీసులు ముందస్తు రెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి




డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజులను బిసి' ఏ' లో చేర్చాలని కోరారు. మరియు కోకా పేటలు 5 ఎకరాలలో ముదిరాజ్ మెదక్ భవనని నిర్మించాలని కోరారు. చట్టసభల్లో ముదిరాజులకు వాటా ఇవ్వాలని జనాభా ప్రతిపాదికన ముదిరాజులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకున్న వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు పున్నాయా, వెంకటేశం, అంజయ్య, సాయిరాం, రవి, సాయిలు, మండల ముదిరాజ్ సంఘం బాధ్యులు తదితరులు ఉన్నారు.

# హెడ్మాస్టర్ అధికార దుర్వినియోగం

**తన మాటే శాసనం శివగామిని రూపం**

**స్కావెంజర్కు రెండు నెలల జీతం ఇవ్వడం లేదు**

**మిడ్ డే మీల్స్ గురించి అడిగినందుకు టీచర్ కు డిప్యూటీ స్**

**తన ఎఱ పొరపాట్లు ఇతరులపై రుద్దడం**

**మాట మాటకు పోలీసులకు ఫిర్యాదు**

**విసిగిపోతున్న అధికారులు పోలీసులు**

**పంతం మార్చుకొని హెడ్మాస్టర్**

**రామాయంపేట ప్రజా జ్యోతి ఏప్రిల్ 10:**
సమాజంలో సభ్యతతో విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను సంస్కరించి తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా పోషించవలసిన ఒక మహిళ హెడ్మాస్టర్ తీరు రామాయంపేట బాలుర ఉన్నత పాఠశాల లో ప్రతిరోజు ఏదో ఒక ఫిర్యాదు చేయడంతో పాటు మాటకు పోలీసులను పిలిపించి ఇతరులను ఇబ్బంది




పెట్టించడం ఈ హెడ్మాస్టర్ కు ఆనవాతిగా మారిందని విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు వేదనకు గురి అవుతున్నారు అయినను ఆమెలో మార్పు రాకపోవడంతో పాటు తన పంతాన్ని నిగిలించుకోవడానికి ఏమాత్రం వెనుకకు తగ్గడం లేదు అని వారు అంటున్నారు విద్యార్థులకు మిడ్ డే మీల్స్ లో లోపాలు ఉన్నాయి అని వంట వాళ్లను మందలించడం తో ఒక టీచర్ పై సదరు హెడ్మాస్టర్ కోపం పెంచుకొని అతన్ని డిప్యూటీ సే న్ పై వేరే పాఠశాలకు పంపించడం జరిగింది పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ తో కూడా గొడవకు దిగి ఆమెకు జీతం రెండు నెలలుగా ఆపివేయడంతో పాటు ఇయ్యమని అడిగినందుకు కూడా ఉపాధ్యాయులను రాసి రంపాన పెడుతుందని ప్రతి ఒక్కరికి ఏదోరకంగా నరకం చూపిస్తానని బెదిరిస్తున్నది అని తెలుపుతున్నారు ఇతర టీచర్లు మౌనంగా భరిస్తున్నారు స్కావెంజర్కు డ్రా అయిన రెండు నెలల నుండి డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు పాఠశాల నుండి పంపించిన టీచర్ నుండి డబ్బులు తీసుకో అని అని బెదిరించడం జరుగుతుందని స్కావెంజర్ మహిళ శ్యామల తెలిపింది ఆమె జీవితం రా ఈయన డబ్బులు దగ్గర పెట్టుకొని ఇవ్వవలసిందేనని స్కూల్ చైర్మన్ కూడా చెప్పిన ఆమె పెడచెవిన పెడుతున్నదని అంటున్నారు మైదానం పక్కన పాఠశాల ఏర్పాటు చేయడంతో అప్పుడప్పుడు పిల్లలు వాలీబాల్ లాంటి ఆటలు ఆడుకోవడం తగిలి తగలకపోవడం ఇలాంటి పిల్ల చేష్టలపై మాట మాటకు పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి పోలీసులను పిలిపించి తనను బాల్ తో కొడుతున్నారని ఎవరో కొట్టిపిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నదని విద్యార్థులు తెలుపుతున్నారు. ఈమె విపరీత చేష్టలపై పై అధికారులు పోలీసులు కూడా విసుక్కుంటున్నారు ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి భరించడం జరుగుతుందన్న అంటున్నారు సదరు టీచర్ పై పగ పట్టిన ఆయన మిడ్ డే మీల్స్ లో కొందరితో డబ్బులు తీసుకున్నట్టు తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలుపుతున్నాడు ఇక్కడ పాఠశాల చదువుల కన్నా ప్రతిరోజు ఎవరితో ఒకరితో కయ్యానికి సిద్ధమవుతున్న హెడ్మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముదిరాజుల అరెస్ట్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్10:**
డిమాండ్ల సాధన కోసం ముదిరాజులు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా శుక్రవారం కౌడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శాఖయ్య గ్రామ అధ్యక్షులు మల్లేశం వార్డు సభ్యులు ప్రశాంత్ మహేష్ సంఘ సభ్యులను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు అనంతరం విడుదల చేశారు.



# జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ బృందం తనిఖీ

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం**



**జహీరాబాద్, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి న్యూస్):**
జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనూస్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకుని పరిశీలించారు. చైర్మన్, కౌన్సిలర్ల బృందం ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటున్నారా మందులు, ఇతర వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి రోగులను, సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనూస్ మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి పాత్ర కీలకమని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, సకాలంలో అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వార్డులో వైద్య బృందాలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజారోగ్యం విషయం లో మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా చైర్మన్. యూనూస్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండంగా విధుల పట్ల ఓ డాక్టర్ నిర్లక్ష్యం చేసే విధులకు గైర్హాజరు కావడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో విధులకు గైరాజరైన వైద్యునికి మేము జారీ చేస్తానని ఆస్పత్రి సూపరింటెండెంట్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జమీల్, జాంగిర్, అక్రం, మహేష్ చౌహన్ వకీల్, జావిద్, నిజామ్ ఇర్మియా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంపింగ్ యార్డ్ లేక పశువులపాకన పంచాయతీ పాలక అధికారుల స్పందన కరువు

**కల్హ్వ ర్. 10.ఏప్రిల్. (ప్రజా జ్యోతి.):**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం అలీ ఖాన్ పల్లి తండాలో రూ. 5 లక్షలతో నిర్మించిన డ్రంపింగ్ యార్డ్ నిరుపయోగంగా మారింది. తడి, పొడి చెత్త వేరు చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఓ రైతు తన సొంత పశువుల పాకగా మార్చుకున్నాడు. అక్కడ గడ్డివాములు, వ్యవసాయ పనిముట్లు ఉంచుతూ వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నాడు. ప్రభుత్వ సొమ్ము వృథా అవుతోందని, ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గ్రామపంచాయతీ అధికారులు కానీ పాలక వర్గానికి చెందిన వారు చూచి చూడనట్లు వ్యవహరించడం జరుగుతుందని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు దీనిపై చర్య తీసుకొని డంపింగ్ యార్డ్ ను విముక్తి కలిగించాలని తాండవాసులు కోరుచున్నారు.



# గడ్డపోతారం పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

**జిన్నారం/ప్రజాజ్యోతి:**
సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డపోతారం పారిశ్రామిక వాడలో ఉన్న మ్యూట్రల్ రసాయన పరిశ్రమలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో అక్కడ పని చేస్తున్న కార్మికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. క్షణాల్లోనే మంటలు భారీగా వ్యాపించడంతో పరిశ్రమ పరిసర ప్రాంతం మొత్తం పొగమంచుతో కమ్ముకుంది. పరిశ్రమలో 'ట్రై టెక్ క్లోరైడ్' అనే రసాయన పదార్థాన్ని తయారు చేసే ప్రక్రియలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ రసాయనాన్ని ప్రాసెస్ చేసే సమయంలో ఒత్తిడి అధికమవడంతో ఒక్కసారిగా ప్రతిచర్య జరిగి మంటలు చెలరేగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మంటలు చూసిన కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీశారు. సమయానికి అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదుఅగ్నిప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సమీప ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్ లు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రసాయన పరిశ్రమ కావడంతో మంటలు అదుపులోకి తేవడం చాలా కష్టతరమైందని అధికారులు తెలిపారు. అయినప్పటికీ సమన్వయంతో పనిచేసి పెద్ద ప్రమాదాన్ని నివారించారు. ఈ ఘటనలో పరిశ్రమకు



భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. యంత్రాలు, ముడి పదార్థాలు, తయారీ యూనిట్లు దగ్ధమై కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ వెల్లడించారు. నష్టంపై పూర్తి అంచనా ఇంకా వేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు. రసాయన పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. స్థానిక ప్రజలు, పారిశ్రామిక వాడలోని ఇతర కార్మికులు ఈ ఘటనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేస్తున్నారు..

# గొంతెమ్మ కోరికలు కావు.. మాది ఆత్మగౌరవ పోరాటం

**-కడుపుకాలి టెంట్ కింద కూర్చున్నాం-విధి నిర్వహణలో మా సోదరులు ప్రాణాలు కోల్పోతున్నరు**
**-గత ప్రభుత్వం 2017లో బ్రిటీష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ తో సంస్థలో విలీనం చేసింది**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**
**-టర్మినేట్ ఆర్డర్లు ఇస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు**
**-ఆర్టిజన్ల ఆరు డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుంది**
**-జోగిపేట దర్నా శిబిరంలో ఉమ్మడి మెదక్ జిల్లా జెఏసి నాయకులు బి. ఎన్ స్వామి, రవికుమార్ గౌడ్**

**అందోలు, ఏప్రిల్10, (ప్రజాజ్యోతి):**
ఆర్టిజన్ కార్మికులం కడుపుకాలి టెంట్ కింద కూర్చున్నాం. మావి గొంతెమ్మ కోరికలు కావు. మాది ఆత్మగౌరవ పోరాటం. ధర్నాలో ఉన్న ఉద్యోగులకు టర్మినేట్ ఆర్డర్లు ఇస్తాం అంటూ భయభ్రాంతులకు గురి చేస్తే ఉద్యమం ఆగదని, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని జిల్లా జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. (టీవీఏఈ జేఏసీ) తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో భాగంగా అందోలు జోగిపేట డివిజన్ కార్యాలయం ఎదుట మూడవ రోజు కొనసాగుతున్న ఆర్టిజన్ల నిరవధిక సమ్మెలో ఉమ్మడి మెదక్ జిల్లా జేఏసీ నాయకులు చైర్మన్ బి.ఎన్ స్వామి, వైస్ చైర్మన్ రవికుమార్ గౌడ్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులు ప్రభుత్వాన్ని అడుగుతున్నది ఆస్తులు కాదని, తమ హక్కుల కోసం 9 యూనియన్లతో కలిపి జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తున్నామన్నారు. తోటి ఉద్యోగులు పిట్టల్లా రాలిపోతున్నా.. కరెంటుకు ఆహుతి అవుతూ ఉన్నా.. అంగవైకల్యం ఏర్పడినా.. ప్రాణభయం ఉన్నా.. ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తే మా కుటుంబాలకు భరోసా ఉంటుందని సంస్థలో చాలీచాలని జీతాలకు పనిచేస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాకు న్యాయం జరగదా? అని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీలనే కోరుతున్నాం. గత ప్రభుత్వం చేయనిది మీరు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని గత రెండు సంవత్సరాలుగా వివిధ సందర్భాలలో కోరుతూ వస్తున్నా ఫలితం లేక సమ్మెలోకి దిగామన్నారు. అందరి ఇళ్లల్లో వెలుగులు నింపే కార్మికుల పట్ల ప్రభుత్వానికి కనికరము ఎందుకు రావడం లేదో తెలియడం లేదన్నారు. దేశాన్ని రక్షించేందుకు సైనికులు ప్రాణాలు కోల్పోతుంటే.. రాష్ట్రంలో వెలుగులు నింపేందుకు ఆర్టిజన్ ఉద్యోగులు కరెంటుకు ఆహుతి అవుతున్నారన్నారు. ఒక సంస్థలో ఒకే రూల్స్ ఉండాలి. కానీ ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో రెండు రూల్స్ ఉన్నాయి. బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ రూల్స్



తో 2017లో గత ప్రభుత్వం ఆర్టిసన్లు గా సంస్థలో విలీనం చేసి, ఇచ్చిన హామీని పక్కన పెట్టిందన్నారు. గత ప్రభుత్వం చేయనిది మీరు చేస్తామన్నారు. ఇప్పుడు హక్కుల కోసం అడిగితే టెర్మినేట్ ల పేరుతో బెదిరిస్తున్నారు. మమ్మల్ని సంస్థలో నుండి బయటకు పంపించే ప్రయత్నం చేస్తే కుటుంబంతో సహా ధర్నాలో కూర్చుంటాం. ప్రభుత్వం ఏ కార్మికుడిని టర్మినేట్ చేసినా రాష్ట్ర జేఏసీ అండగా ఉంటుంది. సమ్మె కారణంగా టర్మినేషన్ పొందిన ఉద్యోగులను సంస్థలో చేర్చుకునే వరకు జెఏసి పోరాడుతుందన్నారు. సమ్మెలో 20 వేల మంది కార్మికులం ఉన్నాం. ఎంతమందిని టర్మినేట్ చేస్తారో చూద్దాం. తెగేదాకా లాగితే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. ఆర్టిజన్ కార్మికుల పట్ల ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లి ప్రేమ మాని, ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఏపీఎస్ బి రూల్స్ వర్తింపజేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందజేయాలి. ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలి. మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్ టు పోల్ వర్కర్లను ఎఫ్ ఓ సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలో విలియం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్మికులు రంజిత్, జోగినాథ్, రాజెందర్, సాయిలు, పవన్, నాగరాజు, మాణిక్యం, మల్లేశం, సుధాకర్, హరిక్రిష్ణ, సురేష్, వసీమ్, ముక్తార్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జామ పండు అమృతమే.. కానీ వీరు తింటే మాత్రం అనర్థమే! తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం

### వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలతో అధిక దిగుబడులు పండించే రైతులు ముందుకు రావాలి





**కల్హే ర్. 10.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**

జామ పండు (గావా) సైడ్ ఎఫెక్ట్స్ : ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో జామ ఒకటి. విటమిన్ సి, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లకు నిలయమైన జామను 'పేదల యాపిల్' అని పిలుస్తారుఅయితే, పోషకాల గని అయిన ఈ పండు అందరికీ, అన్ని వేళలా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జామ పండు తింటే ఎవరికి ఇబ్బందులు ఎదురవుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.. **జలుబు, దగ్గు ఉన్నప్పుడు జాగ్రత్త** ః జామ పండు స్వభావం రీత్యా చలవ చేస్తుంది (కూలింగ్ ఎఫెక్ట్ ). కాబట్టి ఇప్పటికే జలుబు, దగ్గు లేదా ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు దీనికి దూరంగా ఉండాలి. ముఖ్యంగా రాత్రి వేళల్లో జామ పండు తింటే కఫం పెరిగే అవకాశం ఉంది. **జీర్ణ సంబంధిత సమస్యలు (ఇబ్స్ )** ః జామలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. కానీ, 'ఇరిటేటెడ్ బవెల్ సింద్రోమ్' (ఇబ్స్ ) ఉన్నవారు జామను అతిగా తింటే, ఆ ఫైబర్ జీర్ణం కాక కడుపులో గ్యాస్ మరియు నొప్పిని కలిగిస్తుంది.. **కడుపు ఉబ్బరం ( బ్లోటింగ్ )** ః జామలో ఉండే ఫ్రక్టోజ్ (సహజ చక్కెర) మరియు అధిక విటమిన్ సి కొందరిలో కడుపు ఉబ్బరానికి కారణమవుతాయి. జామ తిన్న వెంటనే పడుకోవడం వల్ల శరీరంలో వాపు లేదా అసౌకర్యం కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి తిన్న తర్వాత కొంత సమయం నడవడం మంచిది. **మధుమేహ రోగులకు సూచన** ః మధుమేహ బాధితులకు జామ మంచి పండే (తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వల్ల). అయితే, ఇందులో సహజంగా ఉండే చక్కెరల వల్ల పరిమితి మించకూడదు. రోజుకు ఒక చిన్న పండు సరిపోతుంది. అతిగా తింటే రక్తంలో చక్కెర స్థాయిల్లో మార్పులు రావచ్చు. **ఒక రోజులో ఎన్ని జామ పళ్లు తినాలి** ః ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రోజుకు ఒకటి లేదా రెండు జామ పళ్లను నిరభ్యంతరంగా తినవచ్చు.సరైన సమయం: ఉదయం లేదా మధ్యాహ్నం భోజనానికి ముందు (రెండు భోజనాల మధ్య) తినడం ఉత్తమం.వ్యాయామం: జిమ్‌కు వెళ్లేవారు లేదా వర్కవుట్స్ చేసేవారు దీనిని ప్రీ-వర్కవుట్ స్నాక్‌గా తీసుకోవచ్చు. నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఆధునిక పద్ధతి సాగులో జామ పండ్ల తోటలను పెంచడం జరుగుతుంది . సాధారణంగా ఎర్ర నేలలో పంట సాగును అధికంగా పండిస్తున్నారు అలాగే తెగుళ్ల బారిన పడకుండా సేంద్రియ ఎరువులను వాడడం వేపాకును నన్ను పిచికారి చేయడం వలన నాణ్యత పెరిగి అధిక లాభాలు పొందవచ్చు ఇలాంటి జామ పండ్లను తినడం వలన ఆరోగ్యానికి మంచిదని వైద్య నిపుణులు సూచనలు సలహాలు. పాటించగలరని తెలుపుతున్నారు.



# ముదిరాజులను బిసి-డి బీసీ ఏ లోకి మార్చండి




**అల్లాదుర్గం ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)ః**

అల్లాదుర్గం.. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏ లోకి ప్రభుత్వం వెంటనే మార్చేలా చర్యలు తీసుకోవాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకంటి భూమయ్య, ప్రధాన కార్యదర్శి బాదిన బేతయ్య లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. సందర్భంగా మాట్లాడుతూ సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ కులాన్ని ఇప్పటివరకు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అడుగుతే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ముదిరాజులను రాజకీయంగా అనుకొదొక్కాలని చూస్తే సహించేది లేదని, ముదిరాజ్ జాతి సంక్షేమం మరింత ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముదిరాజ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని , ఇలాంటి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చాలని, బీసీ డీ నుండి బీసీ ఏ లోకి ముదిరాజులను చేర్చాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కొన్నాళ్ల బుచ్చయ్య, దొంత లక్ష్మయ్య, బోయిని సత్తయ్య, కళాయి శ్రీనివాస్, మురారి చిన్న రాములు, బోయిని బాగయ్య, కాటి లక్ష్మణ్, బోయిని బేతాయ తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి సంచరిస్తున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదు

**అల్లాదుర్గం ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)ః**అల్లాదుర్గం. అల్లాదుర్గం, రేగోడు, పెద్ద శంకరంపేట మండల పరిధిలో చిరుతపులి సంచారం చేస్తున్నట్లు తెలిసిన ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సంగం అధ్యక్షుడు బ్రహ్మం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ మండల ఫారెస్ట్ రేంజ్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని . శంకరంపేట తదితర మండలాలు చిరుత పులి సంచారం చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు ధ్రువకరించారని, గట్టు చర్యలు చేపట్టలేదు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల గత రెండు రోజుల కింద రేగోడు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఒక లేగ దూడను పట్టుకు తిన్నట్లు ఆ గ్రామ ప్రజల ద్వారా తెలిసింది. గత నెలలో జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదులు విభాగంలో ఇట్టి చిరుత పులిని పట్టుకొని ఎక్కడైనా దట్టమైన పెద్ద అడవిలో వదిలేయాలని, జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అయినప్పటికీ ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వైఖరి వల్ల పొలాలకు వెళ్లి రైతులు పశువుల కాపర్ లు భయాందోళనకు గురి కావడమే కాకుండా ఈరోజు ఒక మూగ జీవి బలైంది మరియు రైతుకు నష్టం జరిగింది. ఇట్టి విషయమై ఈరోజు కూడా జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఫోన్లో వెంటనే పులిని పట్టుకోవాలని నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. పులిని పట్టుకోవడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. పట్టుకోవడానికి ప్రయత్నిస్తామని సదురు అధికారి తెలపడం జరిగింది. ఫారెస్ట్ అధికారులు గట్టి చర్యలు చేపట్టకపోతే ధర్నా కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది.



# ఘనంగా కె.సి జెవెలర్స్ షాప్ ప్రారంభోత్సవం



**నారాయణఖేడ్,ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:**


నారాయణఖేడ్ పట్టణంలోని కె.సి జెవెలర్స్ (గోల్డ్, సిల్వర్, డైమండ్) షాప్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఓంప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖైసర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభోత్సవ సందర్భంగా జెవెలర్స్ నిర్వాహకులు క్రిష్ణ చారి, మేనేజింగ్ డైరెక్టర్ షైక్ మహేతాబ్ అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన గోల్డ్, సిల్వర్, డైమండ్ ఆభరణాలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు వి. పుండరీకం, ఫయాజ్‌తో పాటు ప్రముఖులు యూసుఫ్, ఆసీఫ్, మొహీత్, షరీఫ్, అబ్రార్, ఫహీం, ఘని, అలాగే వ్యాపారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# భార్యాభర్తలకు ప్రభుత్వ సర్వేయర్ జాబ్

### కొండాపూర్ గ్రామానికి చెందిన వి.కీర్తి,జె.చంద్రశేఖర్,(చందు)

### కోయూర్ మండల్ లో విధులు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** ః మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కీర్తి,చంద్రశేఖర్ భార్యాభర్తలిద్దరికీ ప్రభుత్వ భూ సర్వే ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రతి మండలానికి సర్వేర్లను ఏర్పాటు చేయడానికి పరీక్ష నిర్వహించడంలో సంగారెడ్డి జిల్లాలో 114 మంది పరీక్ష రాయగా 95 మంది ఉత్తీర్ణతయ్యారు. ఇందులో భాగంగా ఒకే గ్రామానికి ఒకే కుటుంబంలో భార్యాభర్తలిద్దరికీ ఒకే చోట ప్రభుత్వ సర్వేయర్ జాబ్ రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. సంగారెడ్డి లైసెన్స్ యూనియన్ అధ్యక్షులుగా చంద్రశేఖర్(చెందు)ను నియమించారు. అధికారికంగా శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూప్రెసిడెంట్ పదవి నాపై నమ్మకం ఉండి అప్పచెప్పినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య**



**రామచంద్రాపురం, ఏప్రిల్ 10:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం (ఆర్సీపురం) మండలంలోని మురికివాడల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ, హౌసింగ్ పీడీ చలపతిరావుతో కలిసి మండలంలోని మార్క్స నగర్, ఇక్రిశాట్ కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. కాలనీవాసులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి, వారి నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పక్కా గృహాల నిర్మాణానికి బస్తీవాసులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇరుకైన స్థలాలు ఉన్న ప్రాంతాల్లో గరిష్టంగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేలా జీ ప్లస్ 5 (+o5) అంతస్తుల పద్ధతిలో ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. దీనివల్ల తక్కువ స్థలంలో ఎక్కువ మందికి మెరుగైన వసతులతో కూడిన ఇళ్లు అందుతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం నాలుగు విడతల్లో నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తుందని వివరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఎంపిక ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని స్పష్టం చేశారు. పర్యటన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల జాబితాను పకడ్బందీగా సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి గౌరవ నివాసం ఇందిరమ్మ ఇల్లు

**-మంజూరు పత్రాలు అందజేసిన సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి**

**-కొత్తగా మున్సిపాలిటీలో 65 మందికి ఇందిరమ్మ ఇండ్లు**

**అందోలు ఏప్రిల్10, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇల్లు పేదోడి గౌరవ నివాసంగా పేరు గాంచింది అని అందోలు జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు.



అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా 65 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. మున్సిపల్ కమిషనర్ రవీందర్ కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ కృష్ణారెడ్డి శుక్రవారం స్థానిక మున్సిపల్ భవనంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు పేదోడి గౌరవ నివాసంగా గుర్తింపు పొందిందని, మధ్య తరగతి కుటుంబానికి సరిపడే విధంగా ఇందిరమ్మ ఇంటి నమూనా ఉందన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇస్తామని గొప్పలు చెప్పింది తప్ప ఆచరణలో సాధ్యం కాలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ గ్రామంలో పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందన్నారు. అందోలు జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఐదు లక్షల రూపాయల జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల లబ్ధిదారులు కృతజ్ఞతతో ఉండాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎ. రవీందర్, కౌన్సిలర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భీమ్లా తండాలో జగదాంబ-సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రూ.60 వేల విరాళం

**గురు పీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:** శివ్వంపేట మండలం భీమ్లా తండాలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజ్ దేవాలయ పూజ కార్యక్రమాల కోసం ప్రముఖ హైకోర్టు న్యాయవాది,సంఘ సేవకుడు జిన్నారం శివకుమార్ గౌడ్ తన వంతు సహాయంగా రూ. 60,000 రూపాయలు విరాళం అందజేశారు. దేవాలయ నిర్మాణం వేగంగా పూర్తి కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుచ్చ నాయక్,గ్రామ సర్పంచ్ లక్ష్మి దుర్గ నాయక్,మాజీ సర్పంచ్ చెన్నా నాయక్,నాయకులు రమేష్ నాయక్,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తండా ప్రజలందరూ శివకుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా తండా నాయకులు,ప్రజలు శివకుమార్ గౌడ్ సేవలను అభినందించారు,ఆయన వంటి దాతలు ముందుకు రావడం వల్ల గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

# టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్‌కు ఘన సన్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:** శుక్రవారం హైదరాబాద్‌లో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్, అనిల్ కుమార్‌కు హార్ధిక అభినందనలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత బలం చేకూరుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,రాధాకృష్ణ,శ్రీశైలం యాదవ్,మన్నె వెంకటేష్,కొండి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు అందరూ అనిల్ కుమార్ భవిష్యత్తులో పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉన్నత లక్ష్యాలే విజయానికి తొలి అడుగు - కలెక్టర్ పి. ప్రావీణ్య

**9--12 తరగతులే జీవితానికి కీలకం - చీజుజు, జీజుజు, జూావీజజుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి .**




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సంగారెడ్డి, ఏప్రిల్ 10, 2026: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం పఠాన్ చెర్వు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్ తర్వాత ఉండే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని సూచించారు. విద్యార్థి జీవితంలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అత్యంత కీలక దశగా పేర్కొన్నారు. ఈ సమయంలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా చీజుజు, జీజుజు ~ాంఝుఅషెవ౩, జూావీజజు వంటి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నదని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతిష్టాత్మక కళాశాలల్లో సీట్లు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జీవితంలో ఎదురయ్యే అవాంతరాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని, కష్టపడే వారికి విజయమే ప్రతిఫలమని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసినచపాతీ మేకింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్శనలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కామధేను ఫౌండేషన్ ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు .




# పనిచేయకుండానే 7,00,000/- పంచాయతీ డబ్బులు విత్డ్రా


**-మునిదేవుని పల్లి పంచాయతీలో గ్రామంలో సంఘటన**


**-సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి ముందస్తుగా డ్రా**

**-అవినీతి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**







Advance Payment For Repair And Maintenance Of Pirla Bavi
Amount : ₹ 3,00,000
Paid To : DAPPU PRASANTH
Signed by Sachiv : Padamati Varalaxmi
Signed by Sarpanch : Dappu Krishna


Payment Orders
Purpose : Advance Payment For Repair And Maintenance Of Pirla Bavi
Amount : ₹ 1,00,000
Paid To : DAPPU PRASANTH

కొండాపూర్ ప్రజా జ్యోతి :

మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.గ్రామంలో పీర్ల బాయి రిపేర్ పనులు చేస్తామని పేర్కొంటూ రూ.7,00,000/- నిధులను సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి ఎలాంటి పనులు చేపట్టకుండా ముందస్తుగా డ్రా చేసి సర్పంచ్ కుటుంబ సభ్యుల పేరుమీద డబ్బులు జమ చేసినట్లు గ్రామస్తులు తమ ఫిర్యాదులో తెలిపారు.గ్రామంలో పనులు చేయకుండానే నిధులను డ్రా చేసి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధమని, దీనిపై తక్షణ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.ఈ ఘటనపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్తో పాటు డీపీఓ, డీఎల్పీఓ, ఎంపీడీవోలకు వేర్వేరుగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధి పేరుతో వచ్చిన నిధులను దుర్వినియోగం చేస్తే గ్రామ ప్రజలకు అన్యాయం జరుగుతుందని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారులు విచారణ చేపట్టి నిజానిజాలు తేల్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ ర్


Purpose : Advance Payment For Repair And Maintenance Of Pirla Bavi
Amount : ₹ 1,00,000
Paid To : DAPPU PRASANTH
Bank Account No. : **********5098
IFSC Code : NA
Voucher No./Date : XVFC/2025-26/P/10 [31/Mar/2026]
Signed by Sachiv : Padamati Varalaxmi [9 days ago]
Signed by Sarpanch : Dappu Krishna [9 days ago]
Acknowledgement Received on : 9 days ago
Payment Received on :


State Bank of India
Bank Branch :SBI Togurepalle
IFSC Code of branch : SBIN0015399

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ ప్రతిమా సింగ్

**- క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలి తథ్యం**

**-పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.,**

**-మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం**

**-ఘనంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా యోగా కార్యక్రమం**

**-ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ కార్యక్రమం-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 10 :

మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా.. శుక్రవారం ఉదయం యోగా కార్యక్రమం ,ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) కు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, డీవైస్ ప్రసన్నకుమార్ , జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి వశిష్ట యోగా కేంద్రం ప్రసిద్ధ యోగా గురువులు ఆకుల రవి, పతంజలి యోగ గురువు మనోరంజని, తో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.యోగా గురువు ఆకుల రవి అధికారులతో ఆసనాలు చేయించారు.అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు పోలీస్ యంత్రాంగం ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు..పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

**- వైద్య కళాశాలల్లో అవగాహన సదస్సులు హర్షణీయం.!**

**- టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.సాయిచరణ్ రెడ్డి**



నర్సాపూర్/హత్నూర ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అన్ని వైద్య కళాశాలలో, విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమని టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.సాయి చరణ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు.. యువతను మత్తుకు దూరం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' సాధనలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమాలను విశేషంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా.రాజీవ్ మరియు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల్లో ఇలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు.

# జిపిఓపై దాడి ఘటనపై నిరసన

**-- నల్ల బ్యాడ్జీలతో తహశీల్దార్ కు వినతి**



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:కొడిపల్లి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జిపిఓ గోపాల్పై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ, నారాయణఖేడ్ మండలంలోని జిపిఓలు నిరసన కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ రాజు పటేల్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్ హసీనా బేగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మాట్లాడుతూ..జిపిఓ గోపాల్ గిరిజన తండాలో గ్రామ సర్వే నిర్వహణ కోసం వెళ్లిన సమయంలో, అక్కడి తాండవాసులు ఆయనపై కంటిలో కారం పోసి దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఉద్యోగులు, విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగి విధులకు అడ్డంకి కలిగించి దాడి చేసిన నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సీసీ వాజీద్, ఆర్ఐ మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అనిల్ రెడ్డి, జిపిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫరీద్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, దినాకర్, జైపాల్, జైశీలతో పాటు పలువురు జిపిఓలు పాల్గొన్నారు.

# మాకుల ఆలయ పేరు మార్పుపై దుష్ప్రచారాన్ని ఖండించిన పట్టణ వాసులు

**మరిపెడ,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):**

మరిపెడ పట్టణ కేంద్ర శివారులోని మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పట్టణ ప్రజల సమావేశం నిర్వహించబ డింది.ఆలయ పేరును మార్చాలంటూ కొందరు బయటి వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారు తీవ్రంగా ఖండించారు.ఆలయ చరిత్రను వక్రీకరించి స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని పట్టణ ప్రజలంతా ఐకమత్యంతో తిప్పికొట్టాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.ఆలయ ప్రాముఖ్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతఅనివారుపేర్కొన్నారు.ఇకపోతే, ఈ నెల 15వ తేదీ బుధవారం ఆలయంలో నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి పారువేట జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై కూడా సమావేశంలో చర్చించారు.